Prajasakthi DL 16/01/14



# మెట్రో స్టాల్‌కు అనూహ్య స్పందన

**హైదరాబాద్ ప్రతినిధి** : నగరంలో ఏర్పాటు చేసిన నుమాయిష్ మేళాలో మెట్రో స్టాల్‌కు అనూహ్య స్పందన కనిపిసోంది. సంక్రాంతి పండగ నాడు సందర్శకులు ఈ స్టాల్‌ను తిలకించేందుకు పోటెత్తారు. సుమారు లక్ష మంది వచ్చి ఉంటారని మెట్రో ఎండి ఎన్‌విఎస్ రెడ్డి అంచనాగా చెప్పారు. మెట్రో నమూనా కోచ్‌ను, మెట్రోలైన్ చిత్రపటాలను ప్రదర్శనకు పెట్టిన విషయం విధితమే. వీటిని చూసేందుకు నగర నలుమూలల నుండి సందర్శకులు పెద్ద సంఖ్యలో వస్తున్నారు. పండగరోజు సెలవు దినం కావడంతో అధిక సంఖ్యలో తరలి వచ్చారు. వారిని అదుపు చేయడానికి ఒక దశలో నిర్వాహకులను ఇబ్బంది కలిగింది. దీంతో 9మంది మెట్రో పోలీస్ సిబ్బందిని ఉపయోగించారు. అనేక మంది తమకు మెట్రో రైల్ ఎలా ఉపయోగపడుతోందని చర్చించుకుంటున్నారు. మెట్రో మ్యాప్‌ను చూసి తమ కాలనీలను గుర్తించుకుంటున్నారు.